# ప్రేరణ

**S.K.R. GOVT. DEGREE COLLEGE, GUDUR, TIRUPATI DIST. AP.,**



# Parents meeting conducted by Department of Commerce on 04.04.2023

**COLLEGE NEWS LETTER APRIL 2023**

# ప్రేరణ






COLLEGE NEWS LETTER APRIL 2023

# ప్రేరణ







**COLLEGE NEWS LETTER APRIL 2023**

# ప్రేరణ




**COLLEGE NEWS LETTER APRIL 2023**

# ప్రేరణ




**COLLEGE NEWS LETTER APRIL 2023**

# ప్రేరణ



**COLLEGE NEWS LETTER APRIL 2023**

# ప్రేరణ

ABN ఆంధ్రజ్యోతి

## మొగల్ చరిత్ర మీద ఎందుకంత మంట?

**భా**రతదేశ చరిత్ర రచన, తీరు తెన్నుల మీద ఇటీవల కాలంలో ఎన్నడూ లేనంతగా దుష్ప్రచారం జరుగుతోంది. చరిత్రను వక్రీకరించడం, చరిత్రను విస్మరించడం రెండూ సమాజానికి చేటు చేస్తాయి. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్సీఈఆర్టీ) తన 11, 12వ తరగతి పాఠ్యపుస్తకాల్లో నుంచి మొగల్ చరిత్రను తొలగించడం ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. మధ్యలో రెండు దశాబ్దాలు మినహా దాదాపు 200 సంవత్సరాల పాటు దేశాన్ని ఏలిన మొగల్ పాలకుల చరిత్రను భావితరాలకు అందించడం పాలకుల విధి. విదేశీయులు, ఇస్లాం మతస్థులు కనుక వారి చరిత్రను హిందూ భారతదేశంలో చదవనక్కర లేదని కేంద్ర ప్రభుత్వం భావించడం సరికాదు. వారి పాలనా కాలం గురించి నేటి విద్యార్థులు తెలుసుకోవాల్సిన అంశాలు ఎన్నో వున్నాయి. అసలు మొగల్ చరిత్రలో దేనిని మాత్రం విస్మరించగలం? భారతచరిత్రలోనే గాక ఆసియా ఖండ చరిత్రలోనే ప్రత్యేక స్థానాన్ని పొందిన బాబర్ చరిత్రనా, మనచరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ పాత్రను పోషించిన అక్బర్ చరిత్రనా, రాజపుత్రులకు ఉన్నతపదవులు ఇచ్చి వారి జీవన విధానంతో మమేకం కావాలని ఆరాటపడిన చరిత్రనా, అక్బర్–బీర్బల్ కథలలోని మానవీయ విలువలనా? సువిశాల భారతావనిని ఏకం చేసి విదేశీ దండయాత్రల నుండి భారతదేశాన్ని కాపాడిన మొగల్ సైనికుల వీరత్వం విస్మరించలేనిది.

మొగల్ పరిపాలనా విధానం, సంస్కరణలు, మత సహనం, సాహిత్య పోషణ, వాస్తుశాస్త్ర ప్రావీణ్యం విస్మరించలేనివి. మన ఆచారాలు, సాంప్రదాయాలపట్ల విశ్వాసంతో మన పండుగలను కూడా తమ పండుగలతో చేర్చి రాజప్రాసాదాలలో నిర్వహించుకొన్న చరిత్రను విస్మరించుకోకూడదు. హర, విజయ, చంద్రసూరి అనే జైన మతాధిపతుల బోధనలతో ప్రభావితుడైన అక్బర్ తాను మాంసభక్షణ మాని, రాజ్యంలో జంతువధను నిషేధించాడు. జురాష్ట్రియన్ సిద్ధాంతాలకు అనుగుణంగా అగ్నికీ, సూర్యుడికీ అంజలి ఘటించాడు. క్రైస్తవ మతాన్ని ఆకళింపు చేసుకొని ఆగ్రా, లాహోర్‌లలో చర్చీల నిర్మాణానికి అనుమతినిచ్చాడు. మతం కన్నా మానవత్వమే గొప్పదని చాటిన అక్బర్ చరిత్రను ఎలా విస్మరించగలం? ప్రజలందరికీ సమన్యాయం జరగాలని ఆగ్రా కోటలో న్యాయగంటను ఏర్పరిచిన జహాంగీర్ చరిత్రను ఎలా కాదనగలం?

షాజహాన్ పాలనాకాలాన్ని ప్రఖ్యాత చరిత్రకారులు విలియం హంటర్, ఎల్ఫిన్‌స్టన్ స్వర్ణయుగంగా అభివర్ణించారు. షాజహాన్ పెద్ద కుమారుడు దారాషికో ఉపనిషత్తులను, భగవద్గీతను పారశీకంలోకి తర్జుమా చేశాడు. అతను రాసిన 'మహా సముద్ర సంగమం' హిందూ, ముస్లిం సంస్కృతుల సంగమం. ఇటువంటి చరిత్రను విద్యార్థులకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. ఔరంగజేబు అహంకారం, అణిచివేత విధానాలతో మొగల్ సామ్రాజ్యం ఎలా దిగజారిందో కూడా నేటి విద్యార్థులకు తెలియాలి. ఆ పాఠ్యాంశాలను యథాప్రకారం కొనసాగించడం ద్వారా భారతదేశంలోని భిన్నత్వంలో ఏకత్వ విధానాన్ని విద్యార్థులు అవగాహన చేసుకొనేందుకు కేంద్రప్రభుత్వం తోడ్పడాలి.

— గోవిందు సురేంద్ర

జాయింట్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్

Date: 08/04/2023, Edition: NTR VIJAYAWADA(NTR VIJAYAWADA MAIN), Page: 4
Source : https://epaper.andhrajyothy.com

ప్రేరణ

# DR. GOVIDU SURENDRA, LECTURER IN HISTORY, PAPER ARTICLE PUBLISHED ON 07.04.2023

సంస్థ 1948లో ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ప్రపంచ బాధపడుతున్నారు. పురుషుల్లో ప్రతి ఐదుగురిలో ఒకరికి

– నేదునూరి కనకయ్య 9440245771

## గత చరిత్ర అంటే హిందుత్వమేనా....

భారతదేశ చరిత్రకారుని తీరు తెన్నులు మీద ఆలోచన కాలంలో ఎప్పుడూ వేరంతగా దుష్ప్రచారం జరుగుతోంది. చరిత్రకారునిలో, భోదనలో తరతమ భేద భావాలు వుండవని యదార్థ సంఘటనలను క్రోడీకరించి సమాజానికి అందివ్వడమే చరిత్రకారుని పని. అయితే ప్రభుత్వాలు మారినప్పుడల్లా భారతదేశ చరిత్రను, దాన్ని చదివే విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో కొన్ని భాగాల ప్రభావం ను ఎక్కువ చేయడమో, లేదా తగ్గించడమో జరుగుతూనే వున్నది. చరిత్రను వక్రీకరించడం, చరిత్రను విస్మరించడం ఈ రెండూ సమాజానికి పెద్ద అవరోధాలుగా నిలుస్తున్నాయి. మధ్యయుగ భారతదేశ చరిత్ర గురించి సమకాలీన రచనలను పరిశీలించినట్లయితే, ఆనాటికి దేశంలో రాజకీయ అస్తవ్యస్త పరిస్థితులు ఏర్పడినప్పటికీ, దేశం యొక్క ఆర్థిక సౌష్ఠవం బలంగానే వుండేది. అవసరానికి మించి వ్యవసాయం ద్వారా ప్రపంచానికి ఆహారాన్ని, ఇతర సంపదలను ఉత్పత్తి చేయగల సత్తా మనదేశానికి వుండేది. విదేశీయులను మనదేశ సౌభాగ్యమును చూసి కన్నుకుట్టేది. కానీ ఆనాటి భారతదేశ పాలకుల యుద్ధవ్యూహాలు విదేశీయుల యుద్ధవ్యూహాలు కన్నా అధ్వాన్న పరిస్థితిలో వుండేవి. ఇలాంటి పరిస్థితిని ఆసరాగా తీసుకొని భారతదేశంలో మొఘల్ సామ్రాజ్య స్థాపన చేసినవాడు బాబర్. సుమారు క్రీ. శ. 1526 నుండి 1857 వరకు మధ్యలో ఒక రెండు దశాబ్దాలు మినహా దాదాపు 300 సంవత్సరాలు పాటూ తమదైన శైలిలో భారతదేశ విస్తృతంగా కాపాడుతూ పరిపాలించిన మొఘల్ పాలకుల చరిత్రను భావితరాలకు అందించడం పాలకుల విధి. భిన్నత్వంలో ఏకత్వాన్ని పాటించే మనదేశం, వాటిలోని మంచిచెడుల సారాంశాన్ని భావితరాలకు అందించే మన వారసత్వంను, గత చరిత్రను అధ్యయనం చేసి అందులోని గుణపాఠాలను భవిష్యత్ పాఠాలుగా తీర్చి దిద్దుకొంటూ జాతిని జాగృతం చేయాలి. భారతదేశ చరిత్రలో మొఘల్ పాలనా కాలం గురించి నేటి విద్యార్థులు నేర్చుకోవాల్సిన అంశాలు ఎన్నో వున్నాయి. కేవలం మొఘల్ పరిపాలకులు విదేశీయులని, ఇస్లాం మతానికి చెందినవారు కనుక హిందూ భారతదేశంలో వారి చరిత్రను చదవనక్కరలేదు అని ఈ కేంద్ర ప్రభుత్వం భావించడం విడ్డూరంగా వుంది. అసలు మొఘల్ చరిత్రలో దేనిని విస్మరించాలి? బాబర్ ప్రదర్శించిన శక్తి సామర్థ్యాలు, హిందుస్థాన్ సార్వభౌమత్వాన్ని చేతుల్లోకి తీసుకొని, సుమారు రెండువందల సంవత్సరాలు భారతదేశ పరిపాలనకు బీజం వేసిన బాబర్ ను భారతదేశ చరిత్రలోనే గాక ఆసియా ఖండ చరిత్రలోనే ప్రత్యేక స్థానాన్ని పొందిన బాబర్ చరిత్రనా? ఒకసారి చేజారిన సార్వభౌమత్వాన్ని తిరిగి చేజిక్కించుకోనేందుకు అహర్నిశలు కృషి చేసిన హుమయూన్ చరిత్రనా? భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించ దగ్గ పాత్రను పోషించిన అక్బర్ చరిత్రనా? ఆనాటి హిందుత్వ వీరులైన రాజపుత్రులను అక్కున చేర్చుకొని వారికి రాజ్యంలో ఉన్నతపదవులు ఇచ్చి వారి జీవన విధానం లో కలిసిపోవాలని ఆరాటపడిన మొఘల్ పాలకుల చరిత్రనా! కౌమార దశలోని విద్యార్థులకు అక్బర్-బీర్బల్ కథలలోని మానవీయ విలువలనా! సువిశాల భారతావనిని ఏకం చేసి విదేశీ దండయాత్రల నుండి భారతదేశాన్ని కాపాడిన మొఘల్ సైనికుల వీరత్వాన్ని భావి భారత పౌరులు తెలుసుకోవలసిన అవసరం లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతాయి. మొఘల్ కాలం నాటి పరిపాలనావిధానం, ఆనాటి వారి సంస్కరణలు, వారి మత సహన విధానం, వారి సాహిత్య పోషణ, వారి యొక్క వాస్తుశాస్త్ర ప్రవీణత, కౌశల్యాలను ఎలా విస్మరించగలము? మన ఆచారాలు, సాంప్రదాయాల సమ్మేళనాలపట్ల మొఘల్ పాలకులలో విశ్వాసం కలిగి మన పండుగలను కూడా వారి పండుగలలో చేర్చి వారి రాజ్యాధికార సారాలలో నిర్వహించుకొన్న చరిత్రను విస్మరించుకోగా దరు. హీర, విజయ, చంద్ర సూరి అనే జైన మతాధిపతుల బోధనల వలన ప్రభావితుడైన అక్బర్ మాంసభక్షణను మాని, రాజ్యంలో జంతువధను నిషేధించాడు. జరాష్ట్రీయన్ సిద్ధాంతాలను అనుసరించి అగ్ని, సూర్యుడు, వెలుతురులకు అంజలి ఘటించిన అక్బర్ ను మరచిపోగలమా? క్రైస్తవ మతంలోని విశేషాలను, ఆకళింపు చేసుకొని ఆగ్రా, లాహోర్ ల యందు చర్చి ల నిర్మాణానికి అనుమతినిచ్చి, అన్ని మతాల సారాంశం మానవ శ్రేయస్సేనని గ్రహించిన అక్బర్ చక్రవర్తి చరిత్రను కాదనగలమా! మతం కన్నా మానవ జీవన విధానమే గొప్పదని చాటిన చరిత్రను ఎలా విస్మరించగలం? ప్రజలందరికీ సమన్యాయం జరగాలని, సత్వర న్యాయం కోసం ఆగ్రాకోటలో న్యాయగంటను ఏర్పరిచిన జహాంగీర్ చరిత్రను కాదనగలమా! ప్రఖ్యాత చరిత్రకారులు అయిన విలియం హాంటర్, ఎల్ఫిన్ స్టన్ షాజహాన్ పాలనాకాలాన్ని స్వర్ణయుగంగా అభివర్ణించారు. సాహితీ రంగంలో షాజహాన్ పాలనను ఇంగ్లాండ్ కు చెందిన ఎలిజబెత్ యుగంతో పోల్చారు కదా, అలాంటి షాజహాన్ చరిత్రను రూపుమాపగలమా! ఇప్పటికీ ప్రపంచ అద్భుతకట్టడాలలో ఒకటిగా భావించే తాజ్ మహల్ చరిత్రను ఎలా సమాధి చేయగలం? షాజహాన్ పెద్ద కుమారుడు దారాషికో సంస్కృతం లోని ఉపనిషత్తులు, భగవద్గీతను పారశీకం లోకి తర్జుమా చేశాడు. ఇతను రాసిన 'మహా సముద్ర సంగమం' హిందూ, ముస్లిం సంస్కృతుల సంగమము కాదా? ఇటువంటి సాహిత్య చరిత్రను విద్యార్థులకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలది కాదా? ఔరంగజేబు అహంకారం, అతని అతివాద విధానాల వలన మొఘల్ సామ్రాజ్యం కష్టాల్లో చిక్కుకొని ఎలా అరాచకత్వంలో పడిందో నేటి విద్యార్థులకు తెలియజేయాలి. సామాజిక శాస్త్రాల ప్రాధాన్యతను భావితరాలకు అందించి వారిలో నైతికతను, మార్గ నిర్దేశకత్వాన్ని పెంపొందించాల్సిన గురుతర బాధ్యత ఈనాటి ప్రభుత్వాలపై వున్నది. జాతీయ విద్య మరియు పరిశోధన మండలి వారు రూపొందించే పాఠ్య పుస్తకాలలో మన దేశ చరిత్రలో అంతర్భాగమైన మొఘల్ చరిత్రను తొలగించడం అనేది సరైన విధానం కాదు. కనుక పాఠ్యాంశాలను యథా ప్రకారం వుంచి విద్యార్థులలో గత చరిత్రలోని భిన్న దృక్పథాలను అవగాహన చేసుకొని భారతదేశ భిన్నత్వంలో గల ఏకత్వ విధానాన్ని, సెక్యులరిజం మౌలిక స్వరూపాన్ని అర్థం చేసుకొనే అవకాశాన్ని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తుందని ఆశిద్దాం.

– డాక్టర్ గోవిందు సురేంద్ర, 9866008662

# ప్రేరణ



•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

## క్రీడల్లో ఉన్నతే లక్ష్యం

### వర్సిటీ స్థాయిలో రాణిస్తున్న గూడూరు విద్యార్థులు

**గూడూరు పట్టణం, న్యూస్‌టుడే:** వారంతా మధ్యతరగతి కుటుంబానికి చెందిన విద్యార్థులు.. సర్కారు కళాశాలల్లో చదివి ఉన్నతస్థాయికి చేరాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. క్రీడారంగంపై మక్కువతో మెలకువలు నేర్చుకుని ఉత్తమ క్రీడాకారులుగా వర్సిటీ స్థాయి క్రీడల్లో గుర్తింపు పొందారు. కళాశాల పీడీ డా. పి. నారాయణరాజు ప్రత్యేక శిక్షణలో అంతర్ కళాశాలల, వర్సిటీ స్థాయి పోటీల్లో రాణిస్తూ మన్ననలు పొందుతున్నారు. వారే గూడూరు పట్టణంలోని ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కీర్తన, మునిచంద్ర, చంద్రశేఖర్‌లు.

#### హ్యాండ్‌బాల్‌లో రాణిస్తూ..

చిట్టమూరు మండలంలోని పేరంటాలమిట్ట గ్రామానికి చెందిన వి. గోపాల్, నారాయణమ్మల కుమారుడు మునిచంద్ర. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బీఎస్సీ చదువుతున్నాడు.. క్రీడలపై మక్కువతో ఉత్తమ ప్రతిభ కనబరచడంతోపాటు చదువులోనూ ముందంజలో ఉన్నాడు. వీఎస్‌యూ విశ్వవిద్యాలయం తరఫున పెరియార్ వర్సిటీ తమిళనాడులో నిర్వహించిన దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయాల హ్యాండ్‌బాల్ పోటీల్లో గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా, ప్రశంసాపత్రం అందుకున్నారు. పాఠశాల స్థాయిలో జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నాడు. జీవితంలో ఉన్నత స్థాయిలో ప్రభుత్వ కొలువు సాధించి, పేదలకు సేవ చేయాలన్నదే ధ్యేయమని తన లక్ష్యమని మునిచంద్ర తెలిపారు.

#### కబడ్డీలో సత్తా చాటుతూ..

గూడూరు పట్టణ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన ఇ. ప్రభుదాస్, రమణమ్మల కుమార్తె కీర్తన. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బీకాం చదువుతోంది. అటు క్రీడల్లోనూ ప్రత్యేక శిక్షణ పొందుతూ వివిధ ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో ప్రత్యేక ప్రతిభ చూపుతోంది. రెండేళ్లుగా క్రీడల్లో రాణిస్తూ పాల్గొన్న ప్రతిచోటా బహుమతిని కైవసం చేసుకుంటోంది. వీఎస్‌యూ తరఫున దక్షిణ మండలం అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో తమిళనాడు రాష్ట్రంలోని అమిటీ విశ్వవిద్యాలయంలో జరిగిన కబడ్డీ పోటీల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. క్రీడారంగంలో రాణించి, ప్రభుత్వ కొలువు సాధించాలన్నదే లక్ష్యమని కీర్తన ఈ సందర్భంగా తెలిపారు.

#### బాల్‌బ్యాడ్మింటన్‌లో తిరుగులేక..

గూడూరు మండలం వెడిచెర్ల గ్రామానికి చెందిన టి. వెంకట రమణయ్య, వాణిల కుమారుడు చంద్రశేఖర్. బీకాం రెండో ఏడాది చదువుతున్నాడు. చదువుతోపాటు క్రీడలపై ఉన్న పట్టుదలతో ఎక్కడ పోటీలు నిర్వహించినా ప్రత్యేక ప్రతిభ కనబరిచి గుర్తింపు పొందుతున్నాడు. వీఎస్‌యూ తరఫున దక్షిణ మండల అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో కర్ణాటకలోని మంగళూరు వర్సిటీలో జరిగిన బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. పాఠశాల, జూనియర్ కళాశాల స్థాయిలో కబడ్డీ, బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రథమస్థానం సాధించి బహుమతులు సొంతం చేసుకున్నారు. జాతీయస్థాయి క్రీడాకారుడిగా రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నదే లక్ష్యమని 'న్యూస్‌టుడే'తో తెలిపారు.

## SPORTS MERIT CERTIFICATES FROM VS UNIVERSITY 10.04.2023

COLLEGE NEWS LETTER APRIL 2023

# ప్రేరణ

**SKR కళాశాల NCC విద్యార్థులు దాదాపు 99% 'B' certificate నందు ఉత్తీర్ణత సాధించారు. కళాశాల NCC officer కోటేశ్వర రావు సార్ గారికి, మన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ గారికి, అధ్యాపకులకు, నాన్ టీచింగ్ సిబ్బందికి, మరియు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులు ( NCC Cadets) కు అభినందనలు.**

**12.04.2023**

# ప్రేరణ




**Capacity building pragram in English at EFLU Hyderabad**

**12.04.2023**

**Dr. GVS. Vallinath, Lecturer in Chemistry**

**COLLEGE NEWS LETTER APRIL 2023**

# ప్రేరణ




**COLLEGE NEWS LETTER APRIL 2023**

# ప్రేరణ




## AMBEDKAR JAYANTHI CELEBRATIONS ON 14.04.2023

# ప్రేరణ







**COLLEGE NEWS LETTER APRIL 2023**

# ప్రేరణ



## DEPARTMENT OF COMPUTER SCIENCE GUEST LECTURE PROGRAMME ON 14.04.2023

COLLEGE NEWS LETTER APRIL 2023

# ప్రేరణ

## ప్రపంచ ప్రసిద్ధి పొందిన వారసత్వ కట్టడాల పరిరక్షణ పై శ్రద్ధ ఏదీ?

ప్రపంచ వ్యాప్తంగా వున్న సాంస్కృతిక వారసత్వ కట్టడాలను పరిరక్షించి వాటి ప్రాముఖ్యతను అందరికీ తెలియజేయాల్సిన ఆవశ్యకత గురించి అంతర్జాతీయ చారిత్రక కట్టడాల మరియు స్థలాల మండలి 1982 లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ కి చేసుకొన్న విన్నపము మేరకు 1983 నుండి యునెస్కో ఆదేశం మేరకుదేశంలోని అనేక ప్రభుత్వ మరియు ప్రైవేట్ వారసత్వ కట్టడాల పరిరక్షణ సంస్థలు, వారసత్వ సాంస్కృతిక చరిత్ర ప్రేమికులు, పర్యాటక, పురావస్తు శాస్త్ర నిపుణులు ప్రతి సంవత్సరము ఏప్రియల్ 18 వ తేదీన ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొంటున్నారు. ఈ సందర్భంగా దేశ సాంస్కృతిక వారసత్వ కట్టడాల పరిరక్షణ గురించి ప్రజలలో అవగాహనను కల్పించి దేశంలోని చారిత్రక ప్రసిద్ధి పొందిన కట్టడాలను, పురాతన స్థలాలను పరిరక్షించడము భావితరాలకు ఈ వారసత్వ సంపదను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. దీని వలన దేశ పర్యాటక రంగాన్ని, దేశ ఆర్థిక అభివృద్ధిని, సాంస్కృతిక అవగాహనను పెంపొందించడం వంటి అంశాలను దేశ సమైక్యతను దృష్టిలో వుంచుకొని అభివృద్ధి చేయవచ్చును. భారతదేశంలోవారసత్వ చారిత్రక కట్టడాలకు, ప్రాముఖ్యమైన స్థలాలకు కొదవలేదు. ప్రాచీన కాలంలోని జైన, బౌద్ధ, హిందూ మతాలకు చెందిన వారసత్వ కట్టడాలు, మధ్యయుగంలోని హిందూ, ముస్లిం మతాలకు చెందిన ప్రముఖ చారిత్రక నిర్మాణాలు, అలాగే ఆధునిక కాలానికి చెందిన క్రైస్తవ మత కట్టడాలను వైజ్ఞానిక, సాంస్కృతిక కోణంలో ఎంతో వారసత్వ సంపదగా గుర్తిస్తూ విశ్వ మానవీయతను చాటిన ఈ ప్రదేశాలను, వీటిలోని చారిత్రక విలువలను భావితరాలకు అందే విధంగా చూడవలెను. ప్రాచీన కాలంనకు చెందిన ఎన్నో జైన, బౌద్ధ నిర్మాణాలు తమ ఉనికి కోల్పోయి అస్పష్టమైన చారిత్రక ఆనవాళ్లుగా ఇతర మతాలకు చెందిన నిర్మాణాలుగా గుర్తింపు పొందిన విధానము చరిత్ర సంస్కృతి పట్ల అవగాహన వున్న ప్రతి ఒక్కరికీ తెల్సిన విషయమే. ఎన్నో చారిత్రక నిర్మాణాలు వివిధ కారణాలతో, వివిధ రూపాలలో నేలమట్టం అయ్యాయని చరిత్ర ద్వారా తెలుస్తుంది. ప్రాచీన చరిత్ర పట్ల అవగాహన లేక ఎంతో ప్రాధాన్యం పొందిన కట్టడాలు, కళా ఖండాలు కూడా కాలగర్భం లో కలసిపోయాయి. విదేశీ దాడులలో కొన్ని, అన్యమతస్థుల పైశాచిక ఆనందంతో కొన్ని, వలస పాలనలో మన సంస్కృతి పట్ల గల నిర్లక్ష్యం వలన అనేక చారిత్రక కళా ఖండాల రూపు రేఖలు అస్పష్టమైపోయాయి. లార్డ్ కర్జన్, విలియం బెంటింక్, చార్లెస్ విల్కిన్స్, విలియం జోన్స్, జేమ్స్ ప్రిన్సెప్, సి. పి. బ్రౌన్ మొదలగు బ్రిటీష్ వారు కొంత వరకు భారత చారిత్రక సంపదను కాపాడుటకు కృషి చేశారు. అయితే మధ్యయుగంలో భారతదేశంలో ఇస్లాం మతం ప్రవేశించి వ్యాప్తి చెందిన ఫలితంగా ముస్లిం చక్రవర్తులు, అధికారులు నిర్మించిన అనేక కట్టడాలు నేడు మనకు కనబడుతున్నాయి. అయితే ఈ నిర్మాణాల్లో కొంత హైందవ సాంప్రదాయ ప్రభావం కూడా కనిపిస్తున్నది. అందుకే ఈ శైలిని ఇండో-ఇస్లామిక్ వాస్తుకళ అని పేర్కొన్నారు. ఈ నిర్మాణాలను మతపరమైన కట్టడాలుగానే కాకుండా లౌకిక నిర్మాణాలదృష్టితో కూడా చూడాలి. మధ్యయుగ భారతదేశంలో వాస్తుశిల్ప కళలు ప్రాచీన భారతదేశ వాస్తు శిల్ప కళలను అనుసరించి నిర్మించినవి. అయితే 12వ శతాబ్దంలో మన దేశంలోకి వచ్చిన తురుష్కులు నూతన పంథాలో నిర్మాణాలను మొదలు పెట్టారు. వీరు పర్షియా, అరేబియా, మరియు మధ్య ఆసియా శైలులను అనుసరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వీరి ముఖ్య నిర్మాణాలైన భవనాలలో, మసీదులలో, సమాధులలో డోమ్లు, కమానులు, మీనార్ లను ఒక ప్రత్యేకతతో నిర్మించారు. ఈ నిర్మాణాలకు భారతీయత కూడా తోడు అవడంతో నిర్మాణరంగ నిపుణులు, శిల్పులు, లేఖకుల మధ్య సాంస్కృతిక మార్పిడి జరిగి గొప్ప నిర్మాణాలకు అంకురార్పణ జరిగింది. ఢిల్లీపాలకులు ఇక్కడ లభించే భారతీయ కళాకారులను, కూలీలను కట్టడాలకు విరివిగా ఉపయోగించుకొని ముస్లిం నిర్మాణాలలో వారి స్వంత శైలిని ప్రతిబింబింప చేసారు. ప్రాచీన భారతీయ జైన, బౌద్ధ, హిందూ కట్టడాల శిథిలాలను కూడా ఈ నిర్మాణాల కొరకు వాడుకొని ఉండవచ్చు. వీరి తొలి నిర్మాణాల్లో ఢిల్లీ లోని కువ్వత్-ఉల్-ఇస్లాం మసీదు మరియు కుతుబ్ మీనార్ ముఖ్యమైనవి. అలాగే అజ్మీర్ లోని అర్హై-దిన్-కా-జోన్ ప్రా మసీదు ముఖ్యమైనది. కుతుబ్ మీనార్ సుమారు 72.5 మీటర్ల పొడవుతో, ప్రారంభంలో 14 మీటర్ల వెడల్పుతో ఐదు అంతస్తుల ఎత్తైన భారీ నిర్మాణం. కుతుబ్ మీనార్ నిర్మాణాన్ని కుతుబుద్దీన్ 1200 సంవత్సరంలో ప్రారంభించి మొదటి అంతస్తును మాత్రం పూర్తి చేసాడు. ఈ నిర్మాణాన్ని ఇల్ టుట్ మిష్ 1230 లో పూర్తి చేసాడు. ఖ్వాజా కుతుబుద్దీన్ భక్తియార్ కాకి అను పేరుగాంచిన ఒక ముస్లిం మత గురువు గౌరవార్థం ఇది నిర్మింపబడినది గా కొందరు పేర్కొంటే మరి కొందరు ఉత్తర భారత దేశం పై ముస్లిం విజయానికి చిహ్నంగా నిర్మించినదని అభిప్రాయపడ్డారు. ఫిరోజ్ షా తుగ్లక్ 1369-70 లలో దీనిపై పిడుగు పడి కొంత పైభాగం దెబ్బతినడంతో ఫిరోజ్ షా తుగ్లక్ పై అంతస్తులను పడగొట్టి రెండు చిన్న అంతస్తులను నిర్మించాడు. 1503లో ఈ పై అంతస్తులు సికిందర్ లోడీ చే పునర్నిర్మించ బడ్డాయి. ఈ విషయాలను ఇ.బి. హావెల్ తన గ్రంథమైన "ఇండి యన్ ఆర్కిటెక్చర్ త్రూ ది ఏజెస్" లో పేర్కొన్నారు. అందమైన దస్తూరి మీనార్ లోనూ, మసీదులోను కనిపిస్తుంది. భారతీయ హిందూ చక్రవర్తులు వేయించిన శాసనాల ప్రభావంతో ముస్లిమ్ ప్రవచనాలు, ఖురాన్ లోని అంశాలను ఈ నిర్మాణాలలో పొందు పరచారు. ప్రపంచ వారసత్వ కట్టడాలలో చోటు సంపాదించుకొని భారతీయ కీర్తిని ప్రపంచం నలుదిశలా చాటుతున్న మన వారసత్వ సంపదను కాపాడుకోవడం మన ముందున్న పెద్ద సవాలు. భారతీయ వాస్తు కళా రంగాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నా యని ఇవి వారసత్వ సంపద పరిరక్షకులు, చరిత్రకారులు, మరియు సాంప్రదాయ నిర్మాణరంగ నిపుణులు ఆందోళన చెందుతూ వున్నారు.ఎంతో చారిత్రక ప్రసిద్ధి, విశిష్టత కలిగిన మన దేశ నిర్మాణాలు యునెస్కో ద్వారా ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు కొరకుమరియు గుర్తింపు కొరకు కృషి చేయడం ప్రభు త్వాల నైతిక విధి. వారసత్వ చారిత్రక కట్టడాలను కూడా మీదా స్వదం చేయడం దేశ సమగ్రతకు, ఐక్యతకు చాలా ప్రమాదకరం. పాఠశాల, కళాశాల స్థాయిల నుండే భారతదేశ వారసత్వం దాని విశిష్టత గురించి, ప్రాచీన కట్టడాల పరిరక్షణ కొరకు ఏర్పడిన సంస్థల గురించి, వాటి చట్టాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం ప్రభుత్వాల నైతికబాధ్యత అని విస్మరించకూడదు. విశ్వవిద్యాల యాల స్థాయిలో పరిశోధనలకు నిధులు మంజూరు చేసి సామాజిక శాస్త్రాల అధ్యయన ప్రాధాన్యతను గుర్తించి, కళాశాల స్థాయి లో వివిధ చారిత్రక కట్టడాలను, స్థలాలను సందర్శించే విధంగా సిలబస్ కరిక్యులం లో పొందుపర్చి అమలు చేయగలిగితే నేటి విద్యార్థులకు మన వారసత్వం మీద అవగాహనను కలిగించి వారిలో మానసిక వైజ్ఞానిక ఆలోచనలను పెంపొందించగలము. చరిత్రను ఉపయోగకరమైన శాస్త్రంగా భావించి లభ్యితమైన సమగ్రమైన భారత దేశ చరిత్రను అధ్యయనం చేక పోవడం వలన మన మూలాలను మనం మరచి మత వైరుధ్యం తలెత్తించుకొని దేశ సమగ్రతకు ఆటంకం కలిగించడా నికి అవకాశం ఏర్పడు తుంది. ఎంతో ప్రకృతి సహజ వైవిధ్య భరితమైన మన దేశ వారసత్వ స్థలాలను, పార్కులను, జంతువుల రక్షణ ప్రదేశాలను, పర్వత శ్రేణులను సంరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలి. దేశంలోని కొన్ని వారసత్వ నగరాలు కాలుష్య కోరలలో చిక్కుకొని జన జీవన ఆరోగ్యంపై దుష్ప్రభావం కలిగి ఆరోగ్యకరమైన జాతి నశించి పోయే ప్రమాదం వున్నది. భారత దేశంలోని చారిత్రక కట్టడాలు, సందర్శన స్థలాలను, వాటి ప్రాము ఖ్యతను వివిధ రూపాలలో ప్రజలకు చేరవేసే స్వచ్ఛంద సంస్థల కు, చరిత్ర సాంస్కృతిక ప్రేమికులకు, వారసత్వ కళాకారులకు మరింత ప్రోత్సాహం కలిగించేలా ప్రభుత్వాలు నిధులు మం జూరు చేయా లి. అలాగే వారికి వివిధ మార్గాల ద్వార ఉపాధి మార్గాలను కల్పిం చాలి. మన పూర్వీకులు మనకు ఎంతో ఘన మైన చారిత్ర క, సహజ వారసత్వ సంపదను మనకు అందించారు, మనము కూ డా మన భావితరాలకు వాటిని అందించాల్సిన అవసరం వున్నది. ఈగర్వ కారణాన్ని నిలుపుకోవడానికి సదా మనము కృషి చేయాలి.

- డాక్టర్ గోవిందు సురేంద్ర 9866008662

**COLLEGE NEWS LETTER APRIL 2023**

# ప్రేరణ

ప్రపంచ ప్రసిద్ధి చెందిన వారసత్వ కట్టడాల పరిరక్షణ వ్రాసిన వ్యాసము చాలా చక్కగా ఉంది ముఖ్యంగా భారత రాజ్యాంగంలో ప్రాథమిక విధులు అయినటువంటి ఆరవ విధి భారతదేశంలో గల మిశ్రమ సంస్కృతిని వారసత్వాన్ని కట్టడాలను వారసత్వాలను కాపాడుట. గురించి అలాగే మీరు ఇందులో తెలిపినటువంటి ప్రతి అంశము ముఖ్యముగాప్రాచీన కాలము నాటికట్టడాలు ను గురించి వాటి పరిరక్షణ గురించి పాఠకులను ఆలోచింపజేసే విధంగాను.. విశ్వవిద్యాలయాలలో పాఠ్యాంశముగా కరికులంలో చేర్చి నేటి తరానికి వారసత్వ సంస్కృతిని కాపాడుటలో మీరు ఇచ్చినటువంటి ఈ వ్యాసము ప్రతి లైను కూడా వివరంగా తెలిపినందుకు ధన్యవాదాలు .. అలాగే ముగింపులో మీరు ఇచ్చినటువంటి నేటి సమాజంలో విద్యార్థులకు మన వారసత్వాన్ని కాపాడుకుంటూ తద్వారా అవసరమైనటువంటి ఉపాధి కల్పించడం అనే అంశము చాలా బాగా ఉంది . ధన్యవాదములు సార్..

**DR. GOVINDU SURENDRA**

**LEC IN HISTORY**

**17.04.2023**

# ప్రేరణ



## IDENTITY CARDS DISTRIBUTION TO ALL STAFF ON 19.04.2023

COLLEGE NEWS LETTER APRIL 2023

# ప్రేరణ



## కళాశాలలో ఏర్పాటు చేయబోతున్న సరస్వతి దేవి విగ్రహం....

**25.04.2023**

**COLLEGE NEWS LETTER APRIL 2023**


# ప్రేరణ



**Capacity building pragram in English at EFLU Hyderabad**
**28.04.2023**
**Dr. MD. MAQSOOD AHMED, Lecturer in MICROBIOLOGY.**

COLLEGE NEWS LETTER APRIL 2023

# ప్రేరణ


to me

NATIONAL ASSESSMENT AND ACCREDITATION COUNCIL

**Dear User,**

The NAAC Peer-team visit to your HEI is scheduled from 18/05/2023 to 19/05/2023 .

**THIS IS AN AUTO GENERATED MAIL, PLEASE DO NOT REPLY TO THIS MAIL.**

Copyright © 2017 NAAC

## SKR GOVT DEGREE COLLEGE
## GUDUR
## TIRUPATI DIST.AP.



**COLLEGE NEWS LETTER APRIL 2023**